తెలుగు దినపత్రిక
RNI/PRGI : TGTEL/26/A2468
# త్రినేత్ర ట్రూత్‌లైన్
నిజం నిక్కచ్చిగా.. నిరంతరం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో - త్రినేత్ర ట్రూత్‌లైన్ తెలుగు దిన పత్రికలో
జిల్లా బ్యూరో, జిల్లా స్టాఫ్- డివిజన్ అసెంబ్లీ ఇంఛార్జీలు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబరు
94419 29000

సంపుటి : 01 సంచిక : 166 ఎడిటర్ : పెరిక అభిలాష్ శుక్రవారం 02-10-2026 పేజీలు : 4 వెల: రూ.2
www.youtube.com/@Thrinethra Truthlinenews | thrinethratruthline_news | Thrinethra Truthline News | www.epaperthrinethratruthline.co.in/

## రేవంత్ వ్యూహంలో కేటీఆర్ చిక్కుకున్నారా?

**అధికార పార్టీపై కౌంటర్ స్ట్రాటజీ అట్టర్ ఫ్లాప్..**
**కేటీఆర్ కౌంటర్ ఎటాక్.. కాంగ్రెస్‌కు కొత్త అస్త్రాలా?**
**ఎర్రవల్లి ఎపిసోడ్‌తో మారిన గేమ్?**
**భూముల రచ్చలో బీఆర్ఎస్‌కు కొత్త తలనొప్పి?**



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న పొలిటికల్ గేమ్‌లో కేటీఆర్ సెల్ఫ్‌గోల్ అయ్యాడా? అధికార పార్టీ తెలివిగా లేవనెత్తిన ఆస్తుల చిట్టా వ్యవహారంలో కౌంటర్ ఎటాక్ చేయబోయి.. తనే వారికి పావుగా మారాడా? తనకు తానే అస్త్రాలను అందించి.. క్షతగాత్రుడవుతున్నాడా? అంటే అవుననే అంటున్నారంతా.
మూడేండ్ల తరువాత ఇప్పుడు కొత్తగా ఎర్రవల్లి ఫామ్‌హౌజ్ భూముల అక్రమాల ఊసెందుకొచ్చింది? 22ఏపై

(మిగతా 2లో..)

## 'మా ఆస్తులు, మీ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?'

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్




(త్రినేత్ర ట్రూత్‌లైన్), హైదరాబాద్: ఆస్తుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఆస్తులు, మీ ఆస్తులపై విచారణకు సిద్ధం' అని స్పష్టం చేశారు. రేవంత్ సోదరులకు రూ.1,000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తూ.. దీనిపై సిట్టింగ్ జడ్జికి లేఖ రాసేందుకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

(మిగతా 2లో..)

## పేదల ఆవేదన అర్థం చేసుకునే మనసు ఉండాలి..

### యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ



ఢిల్లీ: (త్రినేత్ర ట్రూత్‌లైన్) సివిల్ సర్వీస్ ఎంపిక ప్రక్రియను ఆధునీకరించాలని, ఉద్యోగుల సెల్ఫ్ అప్రైజల్ పద్ధతిని ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. గురువారం ఢిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడిన ఆయన.. సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల ప్రథమ లక్ష్యం కావాలన్నారు. పేదల ఆవేదన అర్థం చేసుకునే మనసు ఉద్యోగులకు ఉండాలని పేదల సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను వాడాలన్నారు. దేశం సంస్కరణ రథంపై పరుగు పెడుతోందన్నారు. దేశం క్రమంగా పట్టణీకరణ వైపు ప్రయాణిస్తోందని ఈ విషయంలో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రభుత్వ సేవల్లో ఏఐని సమర్థంగా వాడుకోవాలని సూచించారు. లక్షల కొద్ది పేజీల డేటాను ఏఐ కొద్ది సేపట్లోనే ప్రాసెస్ చేస్తోందన్నారు.

**ప్రతి భారతీయుడి నమ్మకం:**

ఈ రోజు యూపీఎస్సీ 100 సంవత్సరాల ప్రయాణాన్ని జరుపుకోవడమే కాకుండా, ఒక గొప్ప వారసత్వాన్ని కూడా

(మిగతా 2లో..)

## ఖైరతాబాద్ ఉప ఎన్నికపై ఈసీ కీలక ప్రకటన




(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక నిర్వహణపై ఎన్నికల సంఘం (ఈసీఐ) హైకోర్టులో అత్యంత కీలకమైన స్పష్టతనిచ్చింది. ఎలక్షన్ పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ ఉన్న క్రమంలో ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి సంబంధించిన ఎలక్షన్ పిటిషన్ ప్రస్తుతం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉందని, చట్టపరమైన నిబంధనల ప్రకారం కోర్టులో పిటిషన్ విచారణలో ఉన్నంత వరకు ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం లేదని కేంద్ర ఎన్నికల సంఘం న్యాయస్థానానికి లిఖితపూర్వకంగా తెలియజేసింది.
ఇదిలా ఉంటే దానం నాగేందర్ పై హైకోర్టు వేటు వేయడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం క్షేత్రస్థాయిలో ఉప ఎన్నిక సన్నాహాలపై దృష్టి సారించాయి. అయితే, ఎన్నికల చట్టాల ప్రకారం అసలు ఎన్నిక ఫలితాలపై, స్థానంపై ఎలక్షన్ పిటిషన్ కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఉప ఎన్నిక నిర్వహించరాదన్న నిబంధనను ప్రస్తావిస్తూ ఈసీ క్లారిటీ ఇవ్వడంతో ప్రస్తుతానికి ఖైరతాబాద్ ఉప ఎన్నిక తెరపైకి వచ్చే అవకాశం లేదని తేలిపోయింది. దీంతో స్థానిక రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడింది.

## ల్యాండ్ అమ్మేసింది.. మొగుడిని లేపేసింది!

ఉత్తరప్రదేశ్: (త్రినేత్ర ట్రూత్‌లైన్)



ఉత్తరప్రదేశ్‌లోని ముజాఫర్ నగర్‌లో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. ఓ రైతు హత్య కేసులో దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి. ఈ కేసును రెండున్నర రోజుల్లోనే ఛేదించిన పోలీసులు.. రైతు హత్యకు కట్టుకున్న భార్యనే సుపారీ ఇచ్చినట్లు నిర్ధారించారు. తన వివాహేతర బంధాన్ని అడ్డుగా ఉన్నాడన్న కోపంతో ఈ హత్యకు భార్య స్కెచ్ వేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
అసలేం జరిగిందంటే?
ముజఫర్ నగర్‌కు చెందిన ప్రవీణ్ అలియాస్ పర్విందర్ (52)

(మిగతా 2లో..)

## 'ఈసీ కార్యాలయాన్ని తగలబెడతాం'..

### దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్: మాజీ మంత్రి దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గురువారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలన్నారు. లేదంటే ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు.. బీజేపీతో కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు.
కేవలం హిమాయత్ నగర్ డివిజన్‌లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని దానం అన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని మాజీ మంత్రి దానం నాగేందర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఓటర్లకు బిగ్ అలర్ట్..

### ఫారమ్-6కు డిక్లరేషన్ ఇవ్వాల్సిందే: సీఈవో



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మందికి నోటీసులు ఇస్తే ఇప్పటి వరకు 65 లక్షల మంది ఓటర్లు నోటీసులకు సమాధానం ఇచ్చినట్లు సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. 54 లక్షల మందిని తుది ఓటరు జాబితాలోకి తీసుకువచ్చామన్నారు. నవబంర్ 5వ తేదీ వరకు ఈ ప్రక్రియ ఉంటుందని ఆలోపు మిగతా ఓటర్లను కూడా తుది ఓటరు జాబితాలోకి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు హియరింగ్ అనే ప్రక్రియ ఉండేదని ఇకపై దాని స్థానంలో డాక్యుమెంట్ కలెక్ట్ చేసుకోవడమే ఉంటుందన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామని, నోటీసులు అందుకున్న వారిలో 40 శాతం మందిని తుది ఓటరు జాబితాలోకి తీసుకువచ్చామన్నారు.

(మిగతా 2లో..)

## శివాజీ పార్క్‌లో నిరసన చేపట్టి తీరుతాం

### అభిజీత్ దిప్కే సవాల్




జాతీయం: (త్రినేత్ర ట్రూత్‌లైన్) కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ముంబైలోని ప్రసిద్ధ శివాజీ పార్క్‌లో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి తీరుతామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు.

(మిగతా 2లో..)

# రేవంత్ వ్యూహంలో కేటీఆర్ చిక్కుకున్నారా?

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ రాజకీయంగా అధికార పార్టీని ఇరుకున పెట్టిన మాట వాస్తవం. సామాన్య జనాన్ని కూడా ఇబ్బందులు పెట్టేలా జరిగిన తప్పిదాన్ని కనిపెట్టి.. దాన్ని హైలెట్ చేసి మరీ జనామోదం పొందే క్రమంలో.. రేవంత్ తన రాజకీయ వ్యూహంలో భాగంగా ఎర్రవెల్లి భూముల వ్యవహారాన్ని బయటకు తీసినట్టుగా భావిస్తున్నారు.

దీనిపై విచారణ పూర్తయ్యింది. ఆ రిపోర్టు ఇప్పుడు సీఎం వద్ద ఉంది. దళితులకు సంబంధించిన అసైన్డ్ భూములపైనే ఈ వివాదం. దీనిపై సర్కార్ నుంచి ఎలాంటి కామెంట్ వస్తుందోనని అంతా ఎదురు చూస్తున్నారు. కానీ కేసీఆర్ .. అక్రమంగా భూములు లాక్కుని మరీ అక్కడ ఫామ్‌హౌజ్ కట్టుకున్నాడనే ఆరోపణలపై జనం నుంచి మిశ్రమ స్పందనే వచ్చింది. ఇక కేటీఆర్, హరీశ్‌ల ఫామ్‌హౌజ్‌లపైనా ఇప్పుడు రచ్చ చేయడం కూడా డైవర్షన్ పాలిటిక్స్‌గానే చూస్తున్నారు జనం. ఇక ఇది చాలదంటూ తమంతటతామే పావులుగా మారుతున్నారు కేటీఆర్, హరీశ్‌రావులు. కేసీఆర్ పుట్టింది వందల ఎకరాల భూస్వామి కుటుంబంలో అని ఒకసారి, అసలు మేమంతా కలిసి ఉండేందుకు పెద్ద ఇల్లే లేదు..అందుకే కేసీఆర్ అక్కడ, నీనిక్కడ అని కేటీఆర్ అన్న మాటలు అధికార పార్టీకి మరిన్ని అస్త్రాలనే ఇచ్చాయి. వందల ఎకరాలున్న కుటుంబమైతే ఆయన అప్పుడు పేదరికంలో ఎందుకున్నాడనే ఒక అంశాన్ని లేవనెత్తగా, మరి సొంత ఇల్లే లేదన్నారు.. నీకు ఇప్పుడు ఫైవ్ స్టార్ హోటళ్లు ఎలా వచ్చాయని నిలదీస్తున్నారు సీఎం. కేటీఆర్ దుందుడుకు డైరెక్షన్ వల్ల కూడా అధికార పార్టీకి దొరికిపోతున్నాడు. సెల్ఫ్‌గోల్ అవుతున్నాడు.

అసెంబ్లీ వద్ద హంగామాలో తాతామధు .. స్పీకర్‌ను తిట్టిన ఇష్యూ కూడా కేటీఆర్ తనంతట తానుగా రేవంత్‌కు ఇచ్చిన ఓ బ్రహ్మాస్త్రం లాంటిది. కేసీఆర్ ఫామ్‌హౌజ్ వద్ద చావుడప్పు రాజకీయాన్ని ప్లే చేసిన రేవంత్‌కు.. పసుపు నీళ్లు చల్లి మరో అస్త్రాన్ని అందించి.. పార్టీని మరింత ఇబ్బందిలో పడేయడమే కాదు.. అటు కేసీఆర్‌కు కూడా మనశ్శాంతి లేకుండా చేశాడు.

పక్కా ఇది రేవంత్ ఆడుతున్న పొలిటికల్ డైవర్షన్ అని కేటీఆర్‌కు తెలుసు. కానీ దీన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియక చతికిలబడుతున్నాడు. ఏదో చేయబోతున్నాడు. మరేదో అనబోతున్నాడు. దొరికిపోయి సెల్ఫ్‌గోల్ అవుతున్నాడు. ఇదంతా కేటీఆర్ నాయకత్వ లోపంగానే చూడాలి. కేసీఆర్.. కేటీఆర్‌కు ఇచ్చిన ఈ నాయకత్వ పరీక్షలో అతను పూర్తిగా ఫెయిల్ కాగా.. కేసీఆర్, కేటీఆర్.. ఆ పార్టీని ఆస్తుల రాజకీయ వ్యూహంలో చిక్కుకునేలా చేసి... ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి నుంచి జనాన్ని ఇటువైపు లాగడంలో రేవంత్ రెడ్డి పాస్ మార్కులు సాధించాడని చెప్పొచ్చు.

# దుబ్బాక గడ్డకు చెరగని జ్ఞాపకం.. సోలిపేట రామలింగన్న

## సకల జనుల సమ్మెలో పేదోళ్ల పేగు బంధం.. తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం

## ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించిన ప్రజానేతకు ఘన నివాళి

త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: సిద్దిపేట:



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన నాయకుడు, దుబ్బాక నియోజకవర్గ ప్రజలతో సుదీర్ఘ అనుబంధం కలిగిన దివంగత సోలిపేట రామలింగారెడ్డి (లింగన్న) జయంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయనను స్మరించుకుంటున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సామాన్యులు, పేదలు, బలహీన వర్గాల కోసం తన రాజకీయ జీవితాన్ని కొనసాగించిన రామలింగారెడ్డి సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకుంటున్నారు.

### జర్నలిస్టు నుంచి ప్రజా ఉద్యమ నాయకుడిగా..

రాజకీయాల్లోకి రాకముందు రామలింగారెడ్డి జర్నలిస్టుగా పనిచేశారు. మెదక్, జహీరాబాద్, దుబ్బాక, సిద్దిపేట, సంగారెడ్డి ప్రాంతాల్లో జర్నలిజం రంగంలో పనిచేసిన ఆయన ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకునే అవకాశం పొందారు. ఆ అనుభవమే తర్వాత ఆయన ప్రజా జీవితానికి పునాది వేసిందని ఆయన రాజకీయ ప్రస్థానాన్ని వివరించే పలు కథనాలు పేర్కొన్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి. 2018 ఎన్నికల సందర్భంగా ఎన్నికల అఫిడవిట్‌లో నమోదైన వివరాల ప్రకారం ఆయనపై అప్పటికి నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు రికార్డైంది; 2014 ఎన్నికల అఫిడవిట్‌లో 22 కేసులు నమోదైనట్లు ాణ=కు చెందిన వీఎచీవ్ఖు రికార్డులు చూపుతున్నాయి. అయితే ఆ వివరాలు ఆయా ఎన్నికల సమయంలో అభ్యర్థి స్వయంగా సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఉన్నవని గమనించాలి.

### సకల జనుల సమ్మె.. ఉద్యమంలో కీలక ఘట్టం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో సకల జనుల సమ్మె ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఉద్యోగులు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజలు సమ్మెలో భాగస్వాములయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్రంపై రాజకీయ ఒత్తిడి పెంచడంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యమ కాలంలో దుబ్బాక ప్రాంతంలో ప్రజలను సమీకరించడంలో రామలింగారెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆయనను గుర్తు చేసుకునే అను చరులు చెబుతుంటారు. ఉద్యమ సమయంలో ఎదురైన ఇబ్బందులు, కేసులు, నిర్బంధాలు ఆయన ప్రజా జీవితంలో ఒక భాగంగా మారాయని ఆయన జీవన ప్రస్థానానికి సంబంధించిన నివేదికలు పేర్కొన్నాయి.

### నాలుగు సార్లు ప్రజా ప్రతినిధిగా..

రామలింగారెడ్డి దుబ్బాక నియోజకవర్గ రాజకీయాల్లో సుదీర్ఘకాలం కొనసాగారు. 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, 2008 ఉప ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, 2014 మరియు 2018 ఎన్నికల్లో తిరిగి విజయం సాధించి దుబ్బాకకు ప్రాతినిధ్యం వహించారు. 2018 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన వయస్సు 57 సంవత్సరాలు, విద్యార్హత ఇంటర్మీడియట్/12వ తరగతిగా నమోదైంది.

### అభివృద్ధి పనులతో గుర్తింపు

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో రామలింగారెడ్డి తనదైన పాత్ర పోషించారని ఆయన అనుచరులు, స్థానిక ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టేవారని వారు చెబుతున్నారు. అధికార పదవిలో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండటం, గ్రామాల పర్యటనలు చేయడం, స్థానిక సమస్యలను తెలుసుకోవడం ఆయన రాజకీయ శైలిలో భాగంగా ఉండేదని ఆయనను స్మరించుకునే వారు పేర్కొంటున్నారు.

### సామాన్యుల నుంచి నాయకులను తయారు చేసిన నాయకుడు

రామలింగారెడ్డి రాజకీయ ప్రయాణంలో మరో ముఖ్యమైన అంశంగా ఆయనతో కలిసి పనిచేసిన సామాన్య కార్యకర్తలు, స్థానిక నాయకులు నిలుస్తారు.



గ్రామస్థాయి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన పలువురికి అవకాశం కల్పించారని ఆయన అనుచరులు గుర్తు చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కేవలం కార్యకర్తగా కాకుండా భవిష్యత్ నాయకుడిగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో పనిచేసేవారని ఆయనతో సన్నిహితంగా ఉన్నవారు చెబుతుంటారు. అందుకే దుబ్బాక నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయనతో అనుబంధం కలిగిన నాయకులు, కార్యకర్తలు ఇప్పటికీ ఆయనను ఆప్యాయంగా లి ''రామలింగన్న'' లిగా స్మరించుకుంటున్నారు.

### ప్రజలతో మమేకమైన జీవితం

రాజకీయ పదవి కన్నా ప్రజలతో ఉన్న అనుబంధానికే ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిగా రామలింగారెడ్డిని ఆయన అనుచరులు గుర్తు చేసుకుంటున్నారు. పేదలు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారి పక్షాన నిలిచే ప్రయత్నం చేశారని వారు చెబుతున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక అంశాలపై స్పందిస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలనే తపనతో ముందుకు సాగిన ఆయన.. జర్నలిస్టుగా, ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా వివిధ దశల్లో ప్రజలతో మమేకమయ్యారు.

### జయంతి సందర్భంగా జ్ఞాపకాల నివాళి

2020 ఆగస్టు 6న హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ రామలింగారెడ్డి మరణించారు. ఆయన మరణంతో దుబ్బాక నియోజకవర్గంలో విషాదం నెలకొంది. ఆయన మరణానంతరం కూడా ప్రజలు ఆయనతో ఉన్న అనుబంధాన్ని, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూనే ఉన్నారు. ఇప్పుడు ఆయన జయంతి సందర్భంగా మరోసారి దుబ్బాక ప్రజలు రామలింగన్నను గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, ప్రజా సమస్యలపై చేసిన పోరాటం, దుబ్బాక రాజకీయాల్లో ఆయన ప్రస్థానం, సామాన్య కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధం వంటి అంశాలు ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతున్నాయని ఆయన అనుచరులు పేర్కొంటు న్నారు. ''ఎన్ని సంవత్సరాలు గడిచినా దుబ్బాక గడ్డ రామలింగన్నను మరువదు. ఆయన చూపిన సేవా మార్గం, ధర్మం, సిద్ధాంత స్ఫూర్తితో ముందుకు సాగుతాం” అంటూ ఆయన అభిమానులు, అనుచరులు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నారు.

### జోహార్ రామలింగన్న!

దుబ్బాక నేలపై ప్రజా ఉద్యమాల స్ఫూర్తిగా, తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలలో ఒక భాగంగా, సామాన్య ప్రజలతో మమేకమైన నాయకుడిగా రామలింగారెడ్డి జ్ఞాపకాలు కొనసాగుతున్నాయి.

రామలింగన్న ఆశయాలు చిరస్మరణీయం..

ఆయన ప్రజా సేవ స్ఫూర్తిదాయకం..

దుబ్బాక గడ్డ ఆయనను ఎప్పటికీ మరువదు.

# 'మా ఆస్తులు, మీ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?'

(మొదటిపేజీ తరువాయి)

'మిమ్మల్ని వదలం.. హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. మా తాతకు చింతమడకలో వందల ఎకరాలు ఉండేవి. ఇందుకు సంబంధించిన వివరాలు కూడా సీఎంకు పంపిస్తా' అని కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు

ఎన్నో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు బాధలో ఉన్నారని.. వారికి 6 గంటల కరెంట్ కూడా రావడం లేదని తెలిపారు. మోసపోతే గోసపడతారని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని గుర్తుచేశారు. పాత రోజులు మళ్లీ తీసుకొస్తామని రేవంత్ చెప్పారని.. చెప్పినట్టే ఇబ్బందులు ఉన్న పాత రోజులు తెచ్చారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం, కరెంట్ కొనుగోళ్లపై కమిషన్లు తుస్సుమన్నాయని అన్నారు. ఫార్ములా-ఈపై కేసు పెట్టారని.. ఏం తేల్చారని ప్రశ్నించారు.

### సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటనపై

సీఎం రేవంత్ రెడ్డి బాధ ఏంటో ఎవరికీ అర్థంకావడం లేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లలో 35 మంది నేత కార్మికులు చనిపోయారన్నారు. సీఎం రేవంత్ వారిని ఆదుకుంటారని అనుకున్నామని.. రూ.10 లక్షల నష్టపరిహారం ప్రకటిస్తారని ఆశించామని తెలిపారు. శత్రుదేశం మీదకు దండయాత్రకు వెళ్లినట్టు సిరిసిల్లకు వెళ్లారని విమర్శించారు. సీఎం రేవంత్ పర్యటనలో పోలీసులు తప్ప ప్రజలు లేరంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# పేదల ఆవేదన అర్థం చేసుకునే మనసు ఉండాలి..

(మొదటిపేజీ తరువాయి)

జరుపుకుంటున్నామన్నారు. ఇది ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత కలలు కనే ఆకాంక్షల ఉత్సవం. ఈ సంస్థపై ప్రతి భారతీయుడు ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక. ఈ 100 ఏళ్ల ప్రయాణంలో తరాలు మారాయి, ప్రభుత్వాలు మారాయి, సాంకేతికత రూపాంతరం చెందింది మరియు సిలబస్ కూడా మారింది... అయినప్పటికీ, యూపీఎస్సీపై ఉన్న నమ్మకం మాత్రం ఎప్పటిలాగే ఏమాత్రం చెక్కుచెదరకుండా నిలిచిందన్నారు. యూపీఎస్సీ చరిత్రలో ఇప్పటి వరకు నలుగురు మహిళా చైర్ పర్సన్స్ పని చేశారని ఇందులో ముగ్గురు 2014 తర్వాత నియమించిన వారేనన్నారు. యూపీఎస్సీ 100 సంవత్సరాల మైలురాయిని పురస్కరించుకుని ఒక ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని విడుదల చేశారు.

# తెలంగాణ ఓటర్లకు బిగ్ అలర్ట్..

(మొదటిపేజీ తరువాయి)

### ఇంటివద్దకే బీఎల్?వోలు:

నోటీసులు అందినవారి ఇళ్ల దగ్గరకే బీఎల్?వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారన్నారు. ఒక చోట కూర్చుని ఓటర్లను పిలిపించుకోవడం కుదరదని ఓట్లర్ల ఇళ్ల వద్దకే వెళ్లి వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు బీఎల్?వోలకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పని లేదని ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుందన్నారు. ఫారమ్-6కు డిక్లరేషన్ అనేది ఎస్ఐఆర్ పూర్తయిన రాష్ట్రాలకు మాత్రమే మినహాయింపు ఇచ్చారని, తెలంగాణలో ఎస్ఐఆర్ ఇంకా కొనసాగుతున్నందునా ఫారమ్-6 కు డిక్లరేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. నోటీసులు అందిన వారిలో ఎవరైనా వలస వెళ్లి ఉంటే అలాంటి వారిని పిలవాల్సిన అవసరం లేదని ఈఆర్వో ఆన్?లైన్?లోనే వారిని సంప్రదించి ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలనేది ఈసీ ఉద్దేశం అన్నారు.

### మరోసారి గడువు పెంపు లేదు:

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదన్నారు. ఇప్పటికే ఓసారి గడువు పెంపుకోరామని అందువల్ల ఇది కుదరదన్నారు. ప్రస్తుతం ఉన్న గడవు ప్రకారం క్లెయిమ్?లు, అభ్యంతరాల దాఖలుకు గడువు అక్టోబర్ 7 వరకు ఉండగా నోటీసులు జారీ/ అభ్యంతరాల పరిష్కారానికి నవంబర్ 5 వరకు, తుది ఓటరు జాబితా 9 నవంబర్?న ప్రచురించనున్నారు.

# శివాజీ పార్క్‌లో నిరసన చేపట్టి తీరుతాం

(మొదటిపేజీ తరువాయి)

గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ప్రభుత్వం అనుమతులు నిరాకరించినా, ఆంక్షలు విధించినా లెక్కచేయకుండా శివాజీ పార్క్ వేదికగా తమ నిరసనను ప్రారంభించి తీరుతామని తేల్చిచెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకతను కోల్పోయిందని, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న సీఈసీపై కేవలం రాజీనామా మాత్రమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా దిప్కే డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై అభిజీత్ దిప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “జ్ఞానేష్ కుమార్ ఒక దేశద్రోహి.. ఆయనకు సీఈసీ అని పిలిపించుకునే అర్హతే లేదు. ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల్లో కీలుబొమ్మలా మారారు” అని ధ్వజమెత్తారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థ పవిత్రతను కాపాడటానికి తాము ఈ పోరాటాన్ని ముంబై నుంచి ప్రారంభిస్తున్నామని, ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. సీజేపీ తలపెట్టిన ఈ ఆందోళన పిలుపుతో ముంబై నగరంలో, ముఖ్యంగా దాదర్‌లోని శివాజీ పార్క్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# ల్యాండ్ అమ్మేసింది.. మొగుడిని లేపేసింది!

(మొదటిపేజీ తరువాయి)

అనే రైతు సెప్టెంబర్ 27న సమీపంలోని అడవిలో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించాడు. ఆయన శరీరంలో రెండు బుల్లెట్లు దిగి ఉన్నట్లు పోస్టుమార్టం నివేదికలో తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా విచారణ జరపగా షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ప్రవీణ్ భార్య రేఖకు దగ్గరి బంధువైన వికాస్ అనే కాంట్రాక్టర్‌తో 2018-19 నుంచే అక్రమ సంబంధం ఉంది. వీరిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించగా విషయం తెలిసి ప్రవీణ్ తీవ్రంగా వ్యతిరేకించాడు. దీంతో ప్రవీణ్‌ను ఎలాగైనా మట్టుబెట్టాలని రేఖ, వికాస్‌లు పథకం వేశారు.

### భూమిని అమ్మేసి సుపారీ డబ్బులు

భర్తను చంపేందుకు అవసరమైన డబ్బు కోసం రేఖ తనకు ఉన్న ఒక ల్యాండ్‌ను రూ.10 లక్షలకు విక్రయించింది. ఆ డబ్బును వికాస్‌కు అప్పగించింది. వికాస్ ఆ డబ్బును.. రాజా, కళ్యాణ్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులకు రూ.3 లక్షల చొప్పున సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర పన్నాడు. రాజాకు ఇప్పటికే ప్రవీణ్‌తో రూ.1.5 లక్షల ఆర్థిక లావాదేవీల వివాదం ఉండటంతో అతడు వెంటనే ఈ ప్రతిపాదనకు ఒప్పుకున్నాడు.

### అడవిలోకి పిలిచి దారుణ హత్య

పథకం ప్రకారం సెప్టెంబర్ 27న ప్రవీణ్‌ను అడవిలోకి పిలిపించారు. అక్కడ ముందే వేచి ఉన్న రాజా, కళ్యాణ్ సింగ్‌లు ప్రవీణ్‌పై చెరో తుపాకీతో కాల్పులు జరిపి అక్కడికక్కడే హత్య చేసి పారిపోయారు. రంగంలోకి దిగిన పోలీసులు.. పక్కా ఆధారాలతో రేఖ, వికాస్, రాజా, కళ్యాణ్ సింగ్‌లను అరెస్టు చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు అన్యాయం

డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజా ఉ

## అభ్యర్థుల ఎంపికపై పునరాలోచించాలి

## లేకపోతే కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది

## బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్




నల్లగొండ, సెప్టెంబర్ 01, త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల ఎంపికలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆరోపించారు. అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం పునరాలోచించి నిర్ణయాన్ని మార్చుకోకపోతే రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచామని, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతుల్యతను ఎందుకు పాటించలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్‌రెడ్డి, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిందని తెలిపారు. రెండు స్థానాలకు ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడం ద్వారా బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి స్పష్టమైందనిఆరోపించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం, జనాభా ప్రాతిపదికన హక్కుల గురించి మాట్లాడుతున్నారని, అయితే తెలంగాణలో ఆ మాటలకు అనుగుణంగా ఆచరణ కనిపించడం లేదని విమర్శించారు.

మాటల్లో సామాజిక న్యాయం చెబుతూ.. పదవుల కేటాయింపులో మాత్రం ఒకే సామాజిక వర్గానికి వరుసగా అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికపై పునరాలోచించాలని, రెండు స్థానాల్లో కనీసం ఒక స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన నాయకుడికి కేటాయించి సామాజిక సమతుల్యతను పాటించాలని డిమాండ్ చేశారు. తమ దృమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కొదాద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ యువజన సంక్షేమ సంఘం

# ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలి

## ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి

## నల్లగొండలో నల్లజెండాలతో వామపక్ష పార్టీల నిరసన




నల్లగొండ, సెప్టెంబర్ 01, త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘంలోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని నెల్లికంటి సత్యం ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం 2023లో ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టంతో ఎన్నికల సంఘంపై కేంద్ర ప్రభుత్వ ప్రభావం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న నియామక వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

**ఎస్ఐఆర్‌పై ఆందోళన**

తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయని నాయకులు తెలిపారు. సెప్టెంబరు 29 నాటికి తెలంగాణలో 92.88 లక్షల నోటీసులు రూపొందించగా, 88.52 లక్షల నోటీసులు పంపిణీ అయినట్లు, 61.87 లక్షల కేసుల్లో విచారణ పూర్తయినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. వీటిలో 46.88 లక్షల మంది ఓటర్లు తుది జాబితాలో చేర్చేందుకు అర్హులుగా గుర్తించినట్లు సమాచారం. నిరక్షరాస్యులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, వలస కార్మికులు, మైనార్టీ వర్గాలకు చెందిన ఓటర్లపై ఈ ప్రక్రియ ప్రభావం చూపే అవకాశం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరుల ఓటు హక్కు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన అర్హులైన ఓట్లను పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని కోరారు. రాజకీయ పార్టీలతో విస్తృత సంప్రదింపులు జరపాలిఓటర్ల వివరాల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం వంటి ప్రక్రియలను స్థానిక స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని వారు కోరారు. అధికారాల కేంద్రీకరణ వల్ల ఓటర్లలో ఆందోళన నెలకొందని ఆరోపించారు. నల్లగొండ జిల్లా అధికార యంత్రాంగం అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కూడా రాజకీయ పార్టీలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై సమగ్రంగా పరిశీలన జరిపి, తప్పిదాలకు బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎస్ఐఆర్ విధానాన్ని నిలిపివేసి గత విధానంలోనే ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, అర్హులైన పౌరులందరి ఓటు హక్కును పరిరక్షించాలని కోరారు. ఈ డిమాండ్లపై వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పొన్నాల గోపాల్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు ఇందూర్ సాగర్, రాయ్ కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హాషం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రావణ్‌కుమార్, తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఎం.డి. సలీం, దండెంపల్లి సత్తయ్య, కొండా అనురాధ, నలపరాజు సైదులు, తుమ్మల పద్మ, పబ్బు వీరస్వామి, టి. వెంకటేశ్వర్లు, బలుగూరి నరసింహ, ఎన్. రామలింగం, కె.ఎస్. రెడ్డి, అవుట రవీందర్, గాదె నరసింహ, సత్యనారాయణ, బొల్లు రవీందర్, గంజి రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

### పి.వి.శ్రీనివాసరావు

త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: ఖమ్మం:

సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడికి వజ్రాయుధం వంటిదని తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన జరిగిన 'సమాచార హక్కు చట్టం - స్వరూప స్వభావాలు' అనే అంశం పై జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలు, చరిత్ర, గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. కళాచరిత్రను ఈనాటి విద్యార్థులు తెలుసుకోవాలని పేర్కొన్నారు. శ్రీశ్రీ లాంటి కవులు సందర్శించిన కళాశాలలో చదువుతున్నామని సగర్వంగా నిలవాలని కోరారు. జవాబుదారితనం ఉండాలనే ఆలోచనతో ఈ చట్టం వచ్చిందని, పౌర సమాజానికి పారదర్శకత ఉండాలనే ఆకాంక్షతో ఆర్టీఐ-2005లో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించారని తెలిపారు. విద్యార్థులు సామాజిక అవగాహనతో పాటు, పౌర బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించడం ముఖ్యమన్నారు. రాజ్యాంగ వ్యవస్థల గురించి అవగాహన కలిగి ఉండటం అనివార్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా. రమాసత్యవతి, పూర్వ విద్యార్థి వంజాకుల లక్ష్మీ నారాయణ, గెంటేల నారాయణరావు మనుమడు శ్రీనివాసరావు, అధ్యాపకులు బంగారా, డా. వైరవి వర్ధన్, డా.లక్ష్మణరావు, పి. నరసింహారావు, అజిత్, అప్పారావు, కె. శ్రీనివాస్, వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయాన్ష్ అగర్వాల్ జన్మదిన వేడుకలు

**కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 300 మంది చిన్నారులకు అల్పాహార వితరణలి**

త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: వనస్థలిపురం:

"మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో సమాజ సేవలో ముందుంటున్న కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం విశిష్ట సేవా కార్యక్రమం నిర్వహించారు. అమెరికా నివాసి అయాన్ష్ అగర్వాల్ 9వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక అనాథ మరియు పేద పిల్లల పాఠశాలలో ఉదయం ఘనంగా అల్పాహార వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సుమారు 300 మందికి పైగా చిన్నారులకు పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించారు. అనంతరం సమితి ప్రతినిధులు, నిర్వాహకులు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి అయాన్ష్ అగర్వాల్ జన్మదిన వేడుకలను అత్యంత వేడుకగా జరిపారు. చిన్నారులంతా చిరున వ్వులతో అల్పాహారాన్ని స్వీకరించి, తమకు ప్రేమతో ఆహారాన్ని సమకూర్చిన అయాన్ష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాలు తెలియజేశారు. సమితి సభ్యులు కూడా అయాన్ష్ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేశారు. ఇలాంటి జన్మదినాలు, ప్రత్యేక పర్వదినాల సందర్భంగా పేదవారికి, అనాథ చిన్నారులకు సహాయం చేయాలనుకునే దాతలు కృష్ణ గోపాల్ సేవా సమితిని 81068 76999 నంబరులో సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో అట్టహాసంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**సీఎంఆర్ 45వ బ్రాంచ్‌ను ప్రారంభించిన ప్రముఖ నటి మీనాక్షి చౌదరి**

**పోటెత్తిన జనసందోహం.. ఒకేచోట అన్ని రకాల ఫ్యాషన్ కలెక్షన్స్**





త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి: వనస్థలిపురం:

వనస్థలిపురంలో షాపింగ్ ప్రియులకు నూతన అనుభూతిని పంచేందుకు 'సీఎంఆర్ షాపింగ్ మాల్' తన నూతన శాఖను ఘనంగా ప్రారంభించింది. స్థానిక హర్ష టయోటా షోరూమ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ నూతన మాల్‌ను బుధవారం ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వినియోగదారుల ఆదరాభిమానాలతో రాష్ట్రవ్యాప్తంగా దూసుకుపోతున్న సీఎంఆర్ గ్రూప్‌నకు ఇది 45వ షోరూమ్ కావడం విశేషం. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నటి మీనాక్షి చౌదరి రాకతో స్థానిక యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాల్ ప్రారంభోత్సవ వేడుకతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.

**కుటుంబం అంతటికీ ఒకే గొడుగు కింద..**

ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ (పురుషులు, మహిళలు, చిన్నారులు) సరిపోయేలా సరికొత్త ట్రెండీ కలెక్షన్స్, డిజైనర్ వేర్, ట్రెడిషనల్ మరియు వెస్ట్రన్ వేర్ అన్నీ ఒకే చోట అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో అత్యుత్తమ నాణ్యత గల వస్త్రాలను అందించడమే

తమ సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడంతో నగరవాసులు షాపింగ్ చేసేందుకు మాల్‌పై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు. నాణ్యమైన వస్త్రాలు, విశాలమైన పార్కింగ్ వసతి, అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందించేందుకు తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని నిర్వాహకులు తెలిపారు.

# కష్టపడి..
# మొదటిసారి 150 కోట్లు కొట్టారు!




సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి సోలో హీరోగా నిలబడటం అంత ఈజీ కాదు.సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి సోలో హీరోగా నిలబడటం అంత ఈజీ కాదు. ఒక సినిమా హిట్ అయితే వెంటనే మరో అవకాశం వస్తుంది కానీ, రెండు మూడు ఫ్లాప్స్ పడితే అదే వేగంతో మార్కెట్ కూడా కిందకు వస్తుంది. ఇలాంటి ఎత్తుపల్లాలు చాలా చూసిన ఇద్దరు హీరోలు ఇప్పుడు తమ కెరీర్‌లో ఇప్పటివరకు అందని నంబర్ల దగ్గరకు చేరారు. ఒకరు రవితేజ అయితే, మరొకరు నాని. 2 రవితేజ జర్నీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. చిన్న చిన్న పాత్రలు, అసిస్టెంట్ డైరెక్షన్ పనుల నుంచి వచ్చి తర్వాత హీరోగా తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి, విక్రమార్కుడు, ‘కిక్’ లాంటి సినిమాలతో ఒక టైమ్‌లో వరుస హిట్స్ ఇచ్చారు. కానీ తర్వాత ఫ్లాప్స్ కూడా అదే స్థాయిలో వచ్చాయి. ఒకానొక దశలో “రవితేజ మార్కెట్ ఇంతే?” అనే కామెంట్స్ కూడా వచ్చాయి. అలాంటి టైమ్‌లో ‘క్రాక్’, ‘ధమాకా’ లాంటి సినిమాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఇప్పుడు ‘ఇరుముడి’తో ఏకంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ అందుకోవడం ఆయన కెరీర్‌లోనే కొత్త రికార్డ్. ఇన్ని సంవత్సరాల కెరీర్ తర్వాత కూడా మొదటిసారి రూ.200 కోట్ల సినిమా రావడం చిన్న విషయం కాదు. పైగా ఈ నెంబర్ వచ్చిన టైమ్ కూడా రవితేజకు చాలా ముఖ్యమైనదే. నాని కథ కూడా దాదాపు మరో రూట్‌లో అలానే ఉంది. క్లాప్ అసిస్టెంట్‌గా కెరీర్ మొదలు పెట్టి, తర్వాత చిన్న సినిమాలతో హీరోగా వచ్చారు. ఒక్కో సినిమా, ఒక్కో దర్శకుడితో తన మార్కెట్ పెంచుకుంటూ వచ్చారు. భలే భలే మగాడివోయ్, జెర్సీ, దసరా, హాయ్ నాన్న, ‘సరిపోదా శనివారం’ ఇలా సక్సెస్‌లు వచ్చినా మధ్యలో ఫెయిల్యూర్స్ కూడా ఉన్నాయి. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’తో నాని మొదటిసారి రూ.150 కోట్ల మార్క్ దాటారు. డివైడ్ టాక్ ఉన్నా ఓపెనింగ్స్ బలంగా రావడం, మొదటి వారం కలెక్షన్స్ నిలబడటం వల్ల ఈ నెంబర్ సాధ్యమైంది. ఇంతకుముందు నాని సినిమాలు రూ.100 కోట్ల క్లబ్‌లోకి వెళ్లినా, రూ.150 కోట్ల మార్క్ మాత్రం అందలేదు. ఆ గ్యాప్‌ను ఇప్పుడు ‘ది ప్యారడైజ్’ ఫిల్ చేసింది. హైలెట్ ఏంటంటే.. ఒకే ఏడాది చాలా తక్కువ టైమ్ లో ఈ ఇద్దరు కెరీర్ బెస్ట్ కలెక్షన్స్ అందుకున్నారు. ఇక నెక్స్ట్ ఈ స్టార్స్ ఎలాంటి కంటెంట్ తో హిట్స్ కొడతారో చూడాలి.

# జూనియర్ ఎన్టీఆర్ ని వెన్నంటుతున్న సీఎం !

జూనియర్ ఎన్టీఆర్ ఈ తరంలో అద్భుతమైన నటుడు. ఆ విషయంలో రెండవ మాట అవసరం లేదు.



జూనియర్ ఎన్టీఆర్ ఈ తరంలో అద్భుతమైన నటుడు. ఆ విషయంలో రెండవ మాట అవసరం లేదు. అత్యంత ప్రతిభా పాటవాలను వెండి తెర నిండుగా ఆవిష్కరించగల సత్తా ఉన్న అతి కొద్ది మందిలో జూనియర్ ఎన్టీఆర్ ఒకరు. ఆయన తాత సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని తీసుకుని నటనను కొనసాగిస్తున్నారు. పదిహేడేళ్ల వయసులోనే హీరోగా ఎంట్రీ ఇచ్చిన జూనియర్ కి రెండవ సినిమా స్టూడెంట్ నంబర్ వన్ బ్రేక్ ఇచ్చింది. ఇక ఈ రోజున సెట్స్ మీద ఉన్న డ్రాగన్ వరకూ జూనియర్ చేస్తున్న చేసిన ఎన్నో పాత్రలు నటనలో ఆయన ఏమిటన్నది చక్కగా తెలియచేస్తాయి. ఇక చూస్తే జూనియర్ వయసు ప్రస్తుతం 43 ఏళ్ళు మాత్రమే. చాలా కాలానికి : ఇదిలా ఉంటే చాలా కాలానికి ఒక బహిరంగ ఫంక్షన్ కి జూనియర్ ఎన్టీఆర్ హాజరై అభిమానులను విశేషంగా అలరించారు. ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన ‘డోంట్ ట్రబుల్ ద ట్రబుల్’ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జూనియర్ మెరిసారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన పదహారు నిముషాల స్పీచ్ అయితే అక్కడ ఉన్న వారినే కాదు సోషల్ మీడియా ద్వారా చూస్తున్న వారికి కూడా ఎంతగానో ఆకట్టుకుంటోంది. జూనియర్ స్పీచ్ లో ఎక్కడా తడబడకుండా తాను చెప్పాల్సిన విషయం చెబుతూ తన అభిమానుల గురించి తన ఎమోషన్స్ గురించి కూడా విప్పి చెప్పారు ఆద్యంతం నినాదాలు : అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రసంగిస్తున్నంతసేపూ ఆద్యంతం ఆయన అభిమానులు అయితే ఒక్కటే స్లోగన్ చేస్తూ వచ్చారు. సీఎం అంటూ సభలో సందడి చేశారు. ఈ నినాదాలు ఒక వైపు వినిపిస్తున్నప్పటికీ జూనియర్ ఎక్కడా తొణకలేదు, తొట్రుపాటుకు గురి కాలేదు, ఆయన తాను ఏమని చెప్పదలచుకున్నారో ఆ సబ్జెక్ట్ మీద ఎక్కడా డీవీయేట్ కాకుండా తన స్పీచ్ ని కొనసాగించి తన స్థిత ప్రజ్ఞతను చాటుకున్నారు. ఒక విధంగా చూస్తే దటీజ్ ఎన్టీఆర్ అనిపించారు. ఆయనలో మెచ్యూరిటీ లెవెల్స్ ఎంత హైలో ఉన్నాయో కూడా ఈ ఉదంతం మరోసారి నిరూపించినట్లు అయింది. చాశ్రీంశీ =ఘుఎ – నీలాగా బాధపడితే నేను 500 సార్లు సూసైడ్ చేసుకోవాలి: బండ్ల గణేష్ సీఎం మెటీరియల్ గానే : జూనియర్ మంచి వయసులో ఉన్నారు, సినీ హీరోగా ఎంతో కెరీర్ ఉంది. చిన్న వయసులోనే హీరో అయిన ఆయన అపుడే పాతికేళ్ళ ప్రస్థానం పూర్తి చేశారు. మారో పాతికేళ్ల పాటు అంతే దూకుడుగా తన హవా చాటుకునే సత్తా కలిగి ఉన్నారు. ఆయన సినిమాల కమిట్మెంట్ చూస్తే వరసగా ఎన్నో క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాంటి జూనియర్ ని సీఎం అని అభిమానులు ఇప్పటి నుంచే ఎంతగా పిలిచినా ఆయన అందుకే చలించడం లేదని అంటున్నారు. అంతే కాదు తన స్పందన కూడా దాని మీద తెలియజేయకుండా పరిణతి చూపిస్తున్నారు అని అంటున్నారు. లౌక్యంగానే ఉంటూ : ఆ మధ్య ఒక సభలో యాంకర్ ఎవరో మరో పాతికేళ్ల తరువాత జూనియర్ ని ఎలా చూడొచ్చు అని ఆసక్తికరమైన ప్రశ్న వేశారు. దానికి స్పాంటేనియస్ గా జూనియర్ ఇచ్చిన ఆన్సర్ యాంకర్ నే కాదు అందరికీ సర్ప్రైజ్ చేసింది. అప్పటికి 67 ఏళ్ళ వయసులో జూనియర్ ఉంటాడు అని బదులిచ్చి ఆ ప్రశ్నను అలా ముగించారు. నిజానికి యాంకర్ అడిగిన ఉద్దేశ్యం వేరు అన్నది అందరికీ తెలిసిందే జూనియర్ పాలిటిక్స్ లోకి వచ్చి కీలక పదవిలో ఆనాటికి ఉంటాడని ఊహిస్తూ ఊహాజనితమైన ప్రశ్నగా దీనిని సంధించారు. కానీ జూనియర్ అంతే తెలివిగా స్మార్ట్ గా ఆన్సర్ ఇచ్చి తన ప్రస్తుత లక్ష్యం ఏమిటో స్పష్టం చేశారు అని అంటున్నారు.

# ‘డ్రాగన్’ తర్వాత త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ యుద్ధం మొదలు

టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్ – మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కాల్సిన -గాడ్ ఆఫ్ వార్- నిరంతరం వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్ – మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కాల్సిన -గాడ్ ఆఫ్ వార్- నిరంతరం వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్టుపై తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్స్ వెలువడ్డాయి. -డ్రాగన్- సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే ఎన్టీఆర్ ఈ కొత్త ప్రాజెక్ట్ సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. గతంలో ఈ క్రేజీ కాంబినేషన్‌లో వచ్చిన -అరవింద సమేత వీరరాఘవ- బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకోవడం విశేషం. ఇప్పుడు అదే జోడీ మరింత భారీ స్థాయిలో వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. నిజానికి ఈ ప్రాజెక్ట్ ఎప్పుడో ప్రారంభం కావాల్సి ఉన్నా అనివార్య కారణాల వల్ల.. ఎన్టీఆర్ ఇతర కమిట్‌మెంట్ల వల్ల ఆలస్యమైంది. ఈ గ్యాప్‌లో దర్శకుడు త్రివిక్రమ్ వెంకటేష్‌తో కలిసి -ఆదర్శ కుటుంబం- చిత్రాన్ని పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు. అయితే ప్రస్తుతం ఆ పనులన్నీ ముగింపు దశకు రావడంతో... త్రివిక్రమ్ పూర్తి దృష్టిని ఎన్టీఆర్ సినిమాపైనే కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. ఇకపై ఎలాంటి ఆలస్యం లేకుండా ఈ సినిమాను పకడ్బందీగా పట్టాలెక్కించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వంద శాతం పూర్తయింది. కథా చర్చలు పూర్తి కావడంతో పాటు ఫైనల్ వెర్షన్ లాక్ అయినట్లు సమాచారం. కేవలం సినిమా టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేయడం మాత్రమే ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది.



టైటిల్ లాక్ అయిన వెంటనే షూటింగ్ ఏర్పాట్లను వేగవంతం చేసి.. రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు ఆదర్శ కుటుంబం ప్రమోషన్స్ లో త్రివిక్రమ్ హింట్ ఇచ్చారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్‌కు, త్రివిక్రమ్ రాసే పదునైన సంభాషణలు, భావోద్వేగాలతో కూడిన కథాంశం తోడైతే టాలీవుడ్‌లో మరో క్లాసిక్ సినిమాను చూడవచ్చునని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం కమర్షియల్ హంగులే కాకుండా, బలమైన నేపథ్యంతో సాగే ఈ చిత్రం ఇండియన్ సినిమా స్థాయిలో సరికొత్త రికార్డులను సృష్టించేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తున్న -డ్రాగన్- చిత్రానికి సంబంధించిన షూటింగ్ షెడ్యూల్స్ ముగిసిన వెంటనే త్రివిక్రమ్ సినిమా పట్టాలెక్కనుంది. ఈసారి ఎలాంటి డిలే లేకుండా సినిమాను వేగంగా పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తోంది. తారక్, త్రివిక్రమ్ కాంబో మరోసారి బాక్సాఫీస్ వద్ద ఏ విధమైన సంచలనాలు సృష్టిస్తారో చూడాలని నందమూరి అభిమానులు.. సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# శేఖర్ కమ్ముల సినిమాలోని హీరోల్లో ఉండే కామన్ పాయింట్స్ ఇవేనా...

ఆయన సినిమాల్లోని హీరోలు మన పక్కింటి కుర్రాడిలా ఉంటారు. మనం మన నిజ జీవితంలో ఎలా ఉంటామో ఆయన సినిమాల్లోని హీరోలు కూడా అలానే ఉంటారు.కొన్ని సినిమాలు చూసినప్పుడు



ప్రేక్షకుడిలో తెలియని ఒక అనుభూతి కలుగుతుంది. అలాంటి సినిమాలను రిపీటెడ్ గా చూడటానికి ప్రేక్షకులు ఇష్టపడుతుంటారు. అందులో శేఖర్ కమ్ముల మూవీస్ కూడా ఒకటి కావడం విశేషం... ‘ఆనంద్’ సినిమాతో దర్శకుడిగా తన మార్కు చూపించిన శేఖర్ కమ్ముల ఆ తర్వాత ‘గోదావరి’, ‘హ్యాపీడేస్’ లాంటి సినిమాలతో హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు. తన సినిమాల్లోని హీరోల పాత్రలు చాలా సాఫ్ట్ గా ఉంటాయి. అలాగే ఆ హీరోల పాత్రల్లో మనకు కొన్ని కామన్ పాయింట్స్ అయితే కనిపిస్తుంటాయి. చూడగానే నచ్చేస్తారు ఆయన సినిమాల్లోని హీరోలు మన పక్కింటి కుర్రాడిలా ఉంటారు. మనం మన నిజ జీవితంలో ఎలా ఉంటామో ఆయన సినిమాల్లోని హీరోలు కూడా అలానే ఉంటారు. వాళ్ళ బిహేవియర్ కూడా చాలా సున్నితంగా ఉంటుంది. ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా వాళ్ళకి ఏం కావాలో దానిని దక్కించుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు. ఆయన సినిమాల్లోని పాత్రలు మనకు ఆల్ టైం ఫేవరేట్ గా నిలిచిపోతాయి...ఇక ‘హ్యాపీ డేస్’ మూవీలో ‘వరుణ్ సందేశ్’ పోషించిన చందు పాత్ర యంగ్ ఏజ్ లో ఉన్న కుర్రాడు ఎలా ఆలోచిస్తాడో పర్ఫెక్ట్ గా ఆయన క్యారెక్టర్ తెలియజేస్తుంది. ఒకరకంగా పర్ఫెక్ట్ స్టూడెంట్ ఎలా ఉంటాడో ఆయన క్యారెక్టర్ లో చూపించారు. నిఖిల్ పోషించిన రాజేష్ పాత్ర స్టూడెంట్స్ లో ఉండే ఆ దూకుడు తనాన్ని చూపిస్తుంది. ఇలా ఆయన పాత్రలను మలుచుకున్న తీరు కూడా బాగుంటుంది.ఆడవాళ్ళ ఇష్టాలను గౌరవించడం శేఖర్ కమ్ముల అన్ని సినిమాల్లో హీరోలు ఆడవాళ్ళకు ఎక్కువ గౌరవాన్ని ఇస్తారు. ఇక హీరోయిన్లు సైతం ఒకరి మీద డిపెండ్ అవ్వడానికి ఇష్టపడరు వాళ్ళు ఇండిపెండెట్ గా బతకడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు... ఉదాహరణకు ఫిదా సినిమాలో భానుమతి క్యారెక్టర్ తను బాగా చదువుకుని వాళ్ల నాన్న ను బాగా చూసుకోవాలనుకుంటుంది. అలాగే హీరో సైతం ఆమె ఇష్టాలను గౌరవించే వ్యక్తిగా కనిపిస్తాడు... శేఖర్ కమ్ముల హీరోలు అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించరు... బండ్ల గణేష్ అలాగే వాళ్లు రియాలిటికి చాలా దగ్గరగా ఉంటారు. కోపం వస్తే అరుస్తారు మళ్ళీ కామ్ అయిపోతారు. ఇక వాళ్ళు ఎదుర్కొంటున్న పరిస్థితులను బట్టి ఏదైనా బాధ వస్తే ఏడుస్తారు. వాళ్ళ తప్పు ఉంటే హీరోయిన్ కి సైతం ఒకటికి పది సార్లు సారీ చెప్తారు. ఆయన సినిమాల్లో హీరో అంటే చాలా గొప్ప వ్యక్తి లాగా ఏమి చూపించడు తను కూడా సినిమాలో ఒక పాత్ర మాత్రమే అనేలా ఆయన తీర్చిదిద్దుతాడు... అలాగే హీరో చాలా బాగా చదువుకొని సమాజం పట్ల సామాజిక స్పృహతో ఉంటాడు. ఎంతటి పెద్ద సమస్య అయినా సరే చాలా క్లియర్ గా పరిష్కరిస్తారు... కుటుంబం పట్ల చాలా బాధ్యత కలిగి ఉంటారు...ఇవన్నీ ఆయన సినిమాలో హీరో క్యారెక్టర్లకు ఉండే లక్షణాలు..

# కాజల్ థ్రిల్లర్ ఇప్పుడు తెలుగులో కూడా.. ఈ ఓటీటీలో ఉంది!




స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఇప్పుడు లిమిటెడ్ గానే సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. హీరోయిన్ గా కంటే తనకి ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటున్న లీడ్ పాత్రలలో ఆమె నటిస్తుంది. అలా తను ప్రధాన లీడ్ లో నటించిన లేటెస్ట్ థ్రిల్లర్ సినిమానే ‘ది ఇండియా స్టోరీ’. కెమికల్స్ మాఫియా నేపథ్యంలో దర్శకుడు చేతన్ డీకే తెరకెక్కించిన ఈ సినిమా నేరుగా ఓటీటీ లోనే గత కొన్ని రోజులు కితం స్ట్రీమింగ్ కి వచ్చింది.అయితే అప్పుడు తెలుగు స్ట్రీమింగ్ కి రాలేదు. కానీ ఫైనల్ గా ఈ సినిమా ఇప్పుడు తెలుగులో కూడా వచ్చేసింది. ఈ సినిమాని మొదట తీసుకొచ్చిన జియో హాట్ స్టార్ వారే ఇప్పుడు తెలుగులో కూడా నేటి నుంచి తీసుకొచ్చారు. సో ఈ సినిమా చూడాలి అనుకుంటే హాట్ స్టార్ లో వీక్షించవచ్చు. ఇక ఈ సినిమాలో కాజల్ తో పాటుగా శ్రేయస్ తల్పడే, మురళీ శర్మ తదితరులు నటించారు. అలాగే సాగర్ బి షిండే నిర్మాణం వహించారు.

Editor, Publiser & Owned by PERIKA ABHILASH, Address: 2-1-243/25/A, AMBEDKAR NAGAR, NALGONDA, TELANGANA-508001.
Printing: KOLANU PRINTERS H. NO: 6-2-1058, PLOT NO. 10, OLD VT COLONY, HYD ROAD, NALGONDA, TELANGANA-508001.